PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03 నెల్లూరు, 23.08.2013, శుక్రవారం సంపుటి : 33 సంచిక : 12 పేజీలు : 12, వెల : ₹ 4


Dr. A.Swaroop Kumar Reddy, M.D.S.,
Professor - Department of Conservative Dentistry
Specialist - Cosmetic, Lasers & Implant Dentistry
ISO 9001-2008
CARE
SUPER SPECIALITY
DENTAL HOSPITAL
16-1/72, Pogathota, Nellore -524 001. (A.P.)
Ph: 0861-2303300, 6555555
Reimbursement Facility For State Government, APSPDCL & SHAR Employees

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerteluguweekly.com



- కిరణ్‌కి షాకిచ్చిన కేంద్రం
- సమస్యను సర్దు... లేదంటే పెట్టె బేడా సర్దుకోమని హితవు
- రాష్ట్రపతిపాలనైనా పెడ్తాం... రాష్ట్రాన్ని విడగొట్టి తీర్తాం
- ఉద్యమానికి ఊపిరితీసి, సమైక్యానికి పాతరవేసే దిశగా "అతిష్టానం"
- సమైక్యపోరు ఇంకా తీవ్రతరం కావాలి... తెలుగువారి సత్తా "ఢిల్లీ"కి తెలియాలి



# సర్దు.. లేదంటే సర్దుకో...!

రాష్ట్ర విభజన విషయంలో వెనక్కు తగ్గేది లేదని కాంగ్రెస్ అధిష్టానం కుండబద్దలు కొట్టింది. మాటిచ్చేసాం... తెలంగాణ ఇచ్చేస్తున్నాం... ఇందులో రెండో ఆలోచన లేదు... వెనక్కి తగ్గేది లేదు... సీమాంధ్రలో పరిస్థితులను అదుపు చేయండి... మీరు సర్దలేకపోతే తప్పుకోండి. రాష్ట్రపతి పాలన విధించి మేమైనా అదుపుచేస్తాం అని రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డికి సోనియాగాంధీ తేల్చిచెప్పేసింది. రాష్ట్రంలో అన్ని పార్టీలు విభజనకు మద్దతు తెలిపాయని, మరి ఇప్పుడెందుకు అడ్డం తిరుగుతున్నాయని ఆమె ప్రశ్నించింది. సీమాంధ్ర ఉద్యమాన్ని సోనియాగాంధీ ఏ మాత్రం లెక్కచేయడం లేదు. కర్ణుడి చెల్లెలినన్నట్లుగా తన సొంత ఆస్తినేదో తెలంగాణ వాళ్లకు పంచి ఇస్తున్నట్లుగా ఆమె ఫీలింగ్ వుంది.

వన్డే క్రికెట్ మ్యాచ్‌లో 45ఓవర్లు జిడ్డు ఆడి చివరి 5ఓవర్లలో సిక్సర్లు, ఫోర్లతో చెలరేగినా లాభమేముంటుంది. మ్యాచ్ చేజారిపోయాక చివరి ఓవర్లలో బ్యాట్స్‌మెన్ ఫామ్‌లోకి వచ్చినా పెద్దగా ఫలితం వుండదు. స్వతహాగా క్రికెటర్ అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి అంతా అయిపోయాక ఇప్పుడు ఫామ్‌లోకి వచ్చాడు. రాష్ట్ర విభజన విషయంలో తన ఆలోచనలను అధిష్టానం ముందు కుండబద్దలు కొడుతున్నాడు. సిడబ్ల్యూసి భేటీకి ముందే ఆయన ఇంత స్ట్రాంగ్‌గా తన సమైక్యవాదం వినిపించివుంటే అధిష్టానం విభజన విషయంలో కొంతన్నా ఆలోచించి ఉండేదేమో!

రాష్ట్ర విభజనపై ముఖ్యమంత్రికి ముందుగానే సందేహాలున్నాయి. రాష్ట్రాన్ని విభజిస్తే ఎదురయ్యే సమస్యలను ఆయన కాంగ్రెస్ అధిష్టానానికి ముందే నివేదించాడు. కేవలం ఆయన చెప్పడం వరకే చేసాడుగాని రాష్ట్ర విభజనను అడ్డుకునేందుకు బలమైన ప్రయత్నాలు చేయలేదు.

సీమాంధ్రనేతలు ఎవరికి వారే (మిగతా 5వ పేజీలో)

## • కాంగ్రెస్‌ను డోన్ట్‌కేర్

### కె.సి.ఆర్...



### రివర్స్‌గేర్

కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లువుతుంది కాంగ్రెస్‌పార్టీ పరిస్థితి. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఎంపీ సీట్లను గుత్త సొత్తుగా దోచుకుపోదామనుకుని రాష్ట్రంలో విభజన చిచ్చు పెట్టింది కాంగ్రెస్ అధిష్టానం. రాష్ట్రం ఎటైనా తగలబడని, ప్రజలు ఏమైనా కాని, మాకు సీట్లొస్తే చాలు అన్నట్లుగా వుంది కాంగ్రెస్‌పెద్దల వ్యవహారం. రాష్ట్రం మొత్తం మీద తుడిచి పెట్టుకుని పోవడం కంటే ఒక ప్రాంతంలోనైనా పార్టీని నిలుపుకుందామనే ఉద్దేశ్యంతో వెనుకా ముందు ఆలోచించకుండా తెలంగాణ ప్రకటన చేసేసింది. ప్రత్యేక తెలంగాణ ప్రకటిస్తే టీఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేయాలనేది ఇరు పార్టీపెద్దల ఒప్పందం. తెలంగాణపై సిడబ్ల్యూసి నిర్ణయాన్ని తీసుకున్న రోజే దిగ్విజయ్‌సింగ్ ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పారు. తెలంగాణ ప్రకటన వెలువడగానే కేసీఆర్ కూడా కాంగ్రెస్‌లో టీఆర్ఎస్ విలీనం ప్రకటన చేస్తాడని కాంగ్రెస్ ఢిల్లీపెద్దలు ఆశించారు. అయితే ఇప్పుడు పూర్తిగా సీన్ రివర్స్‌లో నడుస్తుంది. కాంగ్రెస్‌లో విలీనం కావడానికి (మిగతా 10వ పేజీలో)



చెన్నై ఈస్ట్‌కోస్ట్ రోడ్డులో నెల్లూరీయుల సారధ్యంలో రూపుదిద్దుకుంటున్న అత్యాధునిక నివాస ప్రాంగణం.
వివరాలు 6, 7 పేజీలలో...

## • టార్గెట్ సమైక్యాంధ్ర

### మాట యన్‌జిఓలది...



### బాట తెలుగుప్రజలది

ప్రత్యేకతెలంగాణ ఉద్యమంలో నాయకులే సారధులై నడిచారు. ఉద్యోగులను, విద్యార్థులను తమ బాటలో నడిపించారు. ప్రత్యేకతెలంగాణ ఉద్యమం తీవ్రంగా నడిచింది ఉస్మానియా, కాకతీయ యూనివర్శిటీలలోనే. ఇక కరీంనగర్, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఓ మోస్తరుగా నడిచింది.

కాని ఇప్పుడు సమైక్యాంధ్ర ఉద్యమం సీమాంధ్రలోని 13జిల్లాల్లో ఉధృతంగా నడుస్తుంది. ఉప్పెనలా వచ్చిన ఈ ఉద్యమం వెనుక రాజకీయనాయకులు లేరు. 9మంది సీమాంధ్ర కేంద్రమంత్రులు ఈ ఉద్యమానికి ముఖం చాటేసారు. సీమాంధ్రకు చెందిన మెజార్టీ ఎంపీల పరిస్థితీ అంతే. రాష్ట్ర మంత్రులలో ఒకరిద్దరు తప్ప సమైక్యఉద్యమాలలో పెద్దగా పాల్గొనడంలేదు. టీడీపీ, వైకాపా, కొద్దిమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే ఈ ఉద్యమాలలో పాల్గొంటున్నారు. రాజకీయ నాయకుల సహకారం లేకపోయినా ఎన్‌జిఓలు, విద్యార్థులు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. 13జిల్లాల్లో ప్రజలు సైతం స్వచ్ఛందంగా ఉద్యమానికి (మిగతా 10వ పేజీలో)

PDF Compressor Free Version



# నిశ్చయతాంబూలం

పాతరోజుల్లో పెళ్ళి నిశ్చితార్థం అంటే అమ్మాయివాళ్లింట్లో రెండు కుటుంబాలకు చెందిన సన్నిహిత బంధువులు కలుసుకొని పెళ్లి నిశ్చయతాంబూలాలను మార్చుకొనేవారు. ఈ తంతుకి పెళ్ళికొడుకు కూడా హాజరయ్యేవాడు కాదు.

మారుతున్న కాలంతో పాటు ఈ వేడుక కూడా మారింది. ఇప్పుడు ఇరు పక్షాల వారూ వందల సంఖ్యలో బంధుమిత్రులను నిశ్చితార్థ వేడుకకు పిలుస్తున్నారు. అమ్మాయితో పాటు అబ్బాయిని ఒకే వేదికపై కూర్చోబెట్టి ఆశీర్వదింపజేస్తున్నారు. 'లాయర్' పాఠకులు, శ్రేయోభిలాషుల సూచనపై "నిశ్చయతాంబూలం" అందిస్తున్నాం.

## అనపల్లివారబ్బాయి - మన్నెంవారమ్మాయి



అనపల్లి అశోకరెడ్డి - సులోచనమ్మల రెండవ కుమారుడు **కమలేష్** పెళ్ళి మన్నెం అమర్‌నాథ్‌రెడ్డి - అనితల రెండవ కుమార్తె **వైష్ణవి**తో కుదిరింది. వీరి నిశ్చితార్థం ఆగస్టు 18వ తేదీ నెల్లూరులో జరిగింది.

# సమైక్యాంధ్ర దీక్షలో ఎమ్మెల్యేలు





పార్టీలు వేరైనా, జెండాలు వేరైనా రాష్ట్ర ప్రజలంతా సమైక్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో అందరూ ఏకమవుతున్నారు. ఒకే తాటిపై నడుస్తున్నారు. ఉద్యోగ, విద్యార్థి సంఘాలు, వ్యాపారులు, యువకులు, ప్రజాసంఘాలు, కార్మికసంఘాలు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సమైక్య గళాన్ని వినిపిస్తున్నారు. ఈ కోవలోనే ప్రజాఉద్యమానికి ఊపిరిపోసేలా సోమవారం నుండి కోవూరుఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. వీరి దీక్షల పట్ల ఉద్యమకారులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఉద్యమానికి ఇలాంటి దీక్షలు మంచి బలాన్నిస్తాయని అభిప్రాయపడుతూ వారికి సంఘీభావం ప్రకటించారు. స్వార్థం కోసం రాష్ట్రాన్ని ముక్కలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలకు తగిన బుద్ధి చెప్తామంటూ అంతా ముక్తకంఠంతో హెచ్చరిస్తున్నారు. టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోనియా దిష్టిబొమ్మలను దహనం చేసారు. డాక్టర్లు న్యాయవాదులు వినూత్నరీతిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. రోడ్లపై వంటావార్పు చేపట్టారు. ఉద్యమాన్ని తీవ్రతరం చేసేలా బైక్‌ర్యాలీలు, మానవహారాలు, రాస్తారోకోలు, ధర్నాలు, ర్యాలీలు చేపట్టారు. రాష్ట్రం సమైక్యంగా ఉండేలా ప్రకటన చేయకపోతే భవిష్యత్తులో జరిగే ఉద్యమం తీవ్రతకు ప్రభుత్వమే ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.






# కమనీయంగా శ్రావణ పౌర్ణమి కళ్యాణం



ఈ నెల 21వ తేదీన శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని నెల్లూరులోని టీటీడీ కల్యాణ మండపంలో హిందూధర్మప్రచారపరిషత్, ధర్మప్రచారమండలి, దేవాదాయ ధర్మాదాయ శాఖలు కలిసి శ్రీవారి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించాయి. వేదపండితులు వేదగిరి ఫణిశర్మ ఆధ్వర్యంలో అర్చకబృందాలు తొలుత శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస ఉత్సవమూర్తులను వేదికపై కొలువుదీర్చి పవిత్ర పుష్పాలు, వజ్రాభరణాలతో అలంకరించి అభిషేకం నిర్వహించారు. అనంతరం వేదమంత్రాల నడుమ మాంగళ్యధారణ కార్యక్రమం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా నారా నాగేశ్వరరావు బృందం భక్తులకు తిరునామాలు దిద్దగా, సంగీతవిద్వాంసులు గుండాల గురవయ్య బృందం ఆలపించిన అన్నమాచార్య కీర్తనలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పివిఎస్ రామకృష్ణ సతీసమేతంగా హాజరయ్యారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆనం వివేకానందరెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, మాజీమేయర్ భానుశ్రీ, అదనపు జాయింట్ కలెక్టర్ పెంచలరెడ్డి దంపతులు, మూలస్థానేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ ఆల్తూరు గిరీష్‌కుమార్‌రెడ్డి, ఆల్తూరు ఆదినారాయణరెడ్డి, దేవాదాయశాఖ ఏ.సి. వేగూరు రవీంద్రరెడ్డి, సి.వి.సుబ్రహ్మణ్యం, వీరిశెట్టి సుధాకర్, కొండా శేఖర్‌రెడ్డి, శ్రీమతి గిరిజమ్మ, ఆలూరి శిరోమణిశర్మ, ఎం.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.








# అత్యాధునిక నివాస ప్రాంగణంలో ర





ముద్రను వే
స్థాయిలో తమ సంస్థ
మోహన్ & అసోసియేట్స్ సారథి
చెన్నైలోని ఈస్టకోస్ట్ రోడ్డులో అత్యాధునిక విలా
రూపుదిద్దుకుంటోంది. దాదాపు మూడు దశాబ్దాలకు ము
సుబ్బరామిరెడ్డి నిర్మించిన ఇందిరా గెస్టహౌస్‌ని ఢిల్లీలో ప్రసిద్ధిగాంచి
లలిత్‌సూరి ఆతిథ్య భవనాన్ని, వీటితో పాటు చెన్నైలో రజనీకాంత్ ప్రతిష్ఠాత్మక
కల్యాణ మండపాన్ని, 1982-85ల మధ్యలో చెన్నైలోనే వైజయంతిమాల, సూపర్‌స్టార్ కృష్ణ, మో
ఇళ్లను, నెల్లూరుతో పాటు వివిధ మహానగరాలలో కార్యకలాపాలు నిర్వహించుకుంటున్న అనేక మె
కళాశాలల భవనాలను తీర్చిదిద్దడంలో తన ప్రతిభానైపుణ్యంతో దేశ స్థాయిలో పేరు సంపాదించు
చెన్నైలోని ఈ.సి.ఆర్ రోడ్డులో భారతదేశంలోనే అత్యధిక సినిమా స్క్రీన్‌లు కలిగిన సముదాయంగా పే
పాటు వివిధ రకాల ఎంటర్‌టైన్‌మెంట్ విభాగాలు కలిగిన "మాయాజాల్" ప్రాంగణం చె
టూరిస్ట్‌స్పాట్ లాంటిది. 27యకరాల విశాలవిస్తీర్ణంలో "మాయాజాల్" రూపుదిద్దుకుంది. ఈ సమ
గృహనిర్మాణం కోసం కేటాయించి "మయాన్స్" లగ్జరీ విల్లాస్ పేరుతో అత్యాధునిక వసతులతో కూడిన రాజభోగాలను తలపించే బంగళాలను నిర్మిస్తున్నారు.

భూతల స్వర్గాన్ని తలపించే స్థాయిలో వినోదం కోసం కావలసిన అన్ని సదుపాయాలను ఒకేచోట వుంచి, సినిమాహాళ్లు, ఫుడ్‌కోర్టులు, షాపింగ్‌మాల్స్, ఆటపాటలు, క్లబ్, స్పా, స్విమ్మింగ్ పూల్, టెన్నిస్‌కోర్టు, క్రికెట్‌నెట్‌లతో పాటు ఇది వుందీ అది లేదూ ... దా కావలసిన ప్రతి ఒక్కటీ మాయాజాల్‌లో అందుబాటులో వున్నాయి.

నూతన విధానాలతో సరికొత్త ఆలోచనలతో రియల్‌ఎస్టేట్ రంగంలో ప్రయోగాత్మకంగా ప్రాజెక్ట్‌లను చేపట్టి విజయం సాధించడమే కాక, కేవలం ఆరేళ్లలో వందకుపైగా ప్రాజెక్టులను హైదరాబాద్‌లో పూర్తిచేసిన ప్రీమియం ఆర్కిటెక్ట్ సంస్థ మోహన్ ఆర్కిటెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్. ఈ సంస్థకు మోహన్‌రెడ్డి ఛైర్మన్‌గా వుండగా, అమెరికాలో యూనివర్శిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియాలో మాస్టర్స్ డిగ్రీ పొంది రియల్‌ఎస్టేట్ మరియు నిర్మాణ రంగంలో రేపటితరం ఆలోచనలను నేటితరానికి చూపిస్తున్న యువ ఇంజనీర్ ఉదీప్‌రెడ్డి మయాన్స్ కన్‌స్ట్రక్షన్స్ & ఇంజనీరింగ్ సర్వీసెస్ సంస్థ మేనేజింగ్‌డైరెక్టర్‌గా కీలకభూమిక పోషిస్తున్నాడు. ఉదీప్ సతీమణి అనితఉదీప్ లాస్‌ఏంజెల్స్‌లోని హాలీవుడ్ స్టూడియోస్‌లో ప్రొడక్షన్ మరియు డైరెక్షన్ విభాగంలో మాస్టర్ డిగ్రీ పొంది అనేక చిత్రాల నిర్మాణంలో ప్రధానపాత్ర పోషించడమే కాకుండా "మాయాజాల్" మల్టిప్లెక్స్ నిర్వహణలో భాగస్వామిగా వున్నారు. ఉదీప్, మోహన్‌రెడ్డికి పెద్ద కుమారుడు.

మోహన్ & అసోసియేట్స్ సి.ఇ.ఓగా మోహన్‌రెడ్డి రెండవ కుమారుడు సందీప్‌రెడ్డి కూడా అమెరికాలో మాస్టర్ డిగ్రీ పొంది "రియల్" ఎస్టేట్ వ్యాపారంతో పాటు నిర్మాణరంగంలో కూడా పలు మెళకువలను నేర్చుకుని ఈ సంస్థలో అతికీలకపాత్ర పోషిస్తున్నాడు. సందీప్ భార్య సరితసందీప్ కూడా బెంగుళూరులో ఇంటీరియర్ డిజైన్‌లో పట్టా పుచ్చుకున్నారు.

ఉదీప్ నేతృత్వంలో రాబోతున్న "మయాన్స్" విల్లాలను 9యకరాల విస్తీర్ణంలో 73 భవనాలతో రూపొందించనున్నారు. ఎ, బి, సి క్యాటగిరీలుగా మూడు విభాగాలలో 3700, 4800, 5300 చదరపు అడుగులలో నిర్మించనున్నారు. ఈ మూడు విభాగాలలోనూ అత్యాధునిక వసతులతో కూడిన ఇంటీరియర్స్‌తో పాటు ఇక్కడ విల్లా కొన్నవారి కోసం హౌస్‌కీపింగ్ సౌకర్యాన్ని కూడా అందిస్తున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో సెలవురోజుల్లో సేదతీరడానికి కార్పొరేట్ తరహాలో

# ాజభోగాలను తలపించే బంగళాలు












నిర్మాణరంగంలో
బ్బాలుగా తనదైన
ంటూ అంతర్జాతీయ
ర్తింపును సాధించిన
హన్‌రెడ్డి ఆధ్వర్యంలో
మైన గృహప్రాంగణం
మలలో తిక్కవరపు
క్ హోటల్స్ అధినేత
ర్మించిన రాఘవేంద్ర
చిరంజీవి ప్రముఖుల
మరియు ఇంజనీరింగ్
ఘనత మోహన్‌రెడ్డిది.
ంచి 16సినిమాహాళ్లతో
సందర్శించేవారికి ఓ
ంలోనే 9యకరాలను

> “తమ తండ్రి మోహన్‌రెడ్డి స్ఫూర్తితో ఆయన వారసత్వాన్ని అందుకుని ఉదీప్, సందీప్‌రెడ్డిలు ఇటు నిర్మాణ అటు రియల్ ఎస్టేట్ రంగంలో తమ సత్తా చాటుతూ తమ వంశ కీర్తిని, నెల్లూరు ఖ్యాతిని చాటుతున్నారు.”

ఈ విల్లాలను నిర్మిస్తూ వీటికి అనుసంధానంగా ఏర్పాటుచేస్తున్న క్లబ్‌హౌస్‌లో హెల్త్‌క్లబ్, పార్టీహాల్, స్విమ్మింగ్‌పూల్, బిలియర్డ్స్, టేబుల్‌టెన్నిస్, స్పా, జాకుజి, సోన, టెన్నిస్‌కోర్ట్, క్రికెట్ నెట్‌లను ప్రత్యేకంగా విల్లాలలో నివసించేవారు మాత్రమే వాడుకునేలా వసతులు కల్పిస్తున్నారు. దక్షిణభారతదేశంలోనే ఒక ప్రతిష్టాత్మక గేటెట్ కమ్యూనిటీ రిసార్ట్స్ కమ్ ఫామ్‌హౌస్ తరహాలో “మయాన్స్” రూపుదిద్దుకుంటోంది. మాయాజాల్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ ద్వారా “మాయాజాల్” ప్రాజెక్టును దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన మేధావుల సారథ్యంలోనే ఈ మయాన్స్ విల్లాస్ తయారవుతున్నాయి. మయాన్స్ కన్‌స్ట్రక్షన్స్ & ఇంజనీరింగ్ సర్వీసెస్ అటు రియల్‌ఎస్టేట్ రంగంలోనూ, ఇటు నిర్మాణరంగంలోనూ అనతికాలంలోనే మంచి గుర్తింపుని సాధించి పెట్టుబడిదారుల విశ్వాసాన్ని తన స్వంతం చేసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్, చెన్నైలలో తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్న సంస్థ అంతర్జాతీయంగా అన్ని ప్రధాన నగరాలకు తమ సేవలను విస్తరించడానికి సన్నాహాలు చేస్తోంది.

తండ్రి మోహన్‌రెడ్డి వారసులుగా ఉదీప్, సందీప్‌రెడ్డిలు కొత్త ఆలోచనలతో కొత్త ఆశయాలతో కొత్తదనానికి ప్రాధాన్యతనిస్తూ విజయపథంలో దూసుకుపోతున్నారు. ఇప్పటికే “మాయాజాల్”తో వచ్చే వారిని మైమరపింపజేస్తున్న ఈ మేధావుల ఆధ్వర్యంలో వస్తున్న “మయాన్స్” ఒక చారిత్రాత్మక ప్రయోగం కాబోతోంది. ఇంతటి ఘన విజయాలు సాధిస్తున్న ఈ తండ్రీకొడుకులు మన నెల్లూరీయులు కావడం అందరికీ గర్వకారణం.

***ఈ అద్భుత ప్రదేశంలో రాజసౌధాన్ని మీ సొంతం చేసుకోవాలంటే 95000 51339 లేదా Email: myansvillas@mayajaal.com ద్వారా వీరిని సంప్రదించవచ్చు.***

***హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ, కోటక్‌మహేంద్రలతో పాటు యాక్సిస్‌బ్యాంక్ వారు కూడా ఈ విల్లా కోసం రుణసదుపాయాన్ని కల్పిస్తున్నారు.***





## భాగ్యనగర నిర్మాణానికి...

# రాళ్లెత్తిన కూలీలు మన నేతలే!



నిజాంపాలనలో హైదరాబాద్ వేరు... ఇప్పుడు ప్రపంచం చూస్తున్న హైదరాబాద్ వేరు. గోల్కొండ కోట, ఛార్మినార్, కుతుబ్‌మినార్, అసెంబ్లీహాల్... నిజాం పాలన వైభవానికి చిహ్నాలు. హైదరాబాద్‌కు చారిత్రక ప్రాశస్త్యం తెచ్చిన కట్టడాలు.

అయితే హైదరాబాద్‌కు ఆధునిక సొగసులు తెచ్చిందెవరు? దీనినొక సాంకేతిక నగరంగా మార్చిందెవరు? అంతర్జాతీయ సమాజాన్నే ఇటువైపు చూసేలా చేసిందెవరు? ఖచ్చితంగా ఈ ప్రశ్నకు సమాధానం తెలంగాణ నేతలు మాత్రం కాదు. ముమ్మాటికీ సీమాంధ్ర నేతలే! సీమాంధ్రకు చెందిన నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబునాయుడు, వై.యస్.రాజశేఖరరెడ్డిల హయాంలోనే హైదరాబాద్ నగరాభివృద్ధికి శ్రీకారం జరిగింది. హైదరాబాద్ నగరానికి ఒకప్పుడు గోల్కొండ ల్యాండ్‌మార్క్ అయితే ఇప్పుడు దానిని మరిపించే ల్యాండ్‌మార్క్ హుస్సేన్‌సాగర్ ట్యాంక్‌బండ్. మూసుకుపోయిన మూసీనదిని ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్ది, దానిచుట్టూ నెక్లెస్‌రోడ్డును ఏర్పాటుచేసి, హుస్సేన్‌సాగర్ మధ్యలో గౌతమబుద్ధుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన మహానాయకుడు ఎన్టీఆర్. తెలుగుజాతికి వెలుగుదివిటీలైన మహనీయుల విగ్రహాలను ట్యాంక్‌బండ్ మీద ఏర్పాటు చేసిన ఘనత కూడా ఆయనదే! ఇక హైదరాబాద్‌ను ఐటి బాట పట్టించి హైటెక్‌సిటీని నెలకొల్పిన నాయకుడు చంద్రబాబునాయుడు. ఎందుకు పనికిరాని భూముల్లో ఐటి హబ్‌ను ఏర్పాటుచేసి సాఫ్ట్‌వేర్ కంపెనీలకు హైదరాబాద్‌ను సెంటర్‌గా మార్చాడు. హైదరాబాద్ నగరంలో ఈరోజు ప్రతిరోడ్డు కూడా ఎంతో విశాలంగా వుందంటే అది చంద్రబాబునాయుడు పుణ్యమే. ప్రధాన రహదారుల్లో ఆక్రమణలను నిలువునా తొలగించి, ఫ్లైఓవర్‌ల నిర్మాణంతో హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యను తగ్గించిన ఘనాపాటీ చంద్రబాబు. ఇక హైదరాబాద్‌లో వుండేవాళ్లు ఎప్పటికీ మరచిపోలేని మహానేత వై.యస్.రాజశేఖరరెడ్డి. 2004లో ఆయన సీఎం అయ్యిందిమొదలు వేలకోట్ల రూపాయలు హైదరాబాద్ మీద కుమ్మరించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వంటి ఎయిర్‌పోర్ట్ మన దేశంలోనే ఎక్కడా లేదు. వై.యస్. చొరవతోనే శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వచ్చింది. ఇక పి.వి. నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హైవే, మెట్రోరైల్ హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది. హైదరాబాద్‌లో నిజాం నవాబులు కట్టించిన పాత భవనాలు తప్పితే అధునిక నిర్మాణమంతా సీమాంధ్రకు చెందిన ముఖ్యమంత్రుల పుణ్యమే! హైదరాబాద్ అభివృద్ధికి తెలంగాణ నాయకులు చేసింది శూన్యం. కాని ఈరోజు విభజన నిర్ణయంతో పనిచేసింది ఒకరయితే ఫలితం అనుభవించబోతున్నది మరొకరన్నట్లుగా వుంది.







Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.